## డీలర్ యొక్క పాత్ర – కార్యాచరణ – బాధ్యతలు

- **ఎఫ్.పి.ఏ. డీలర్ క్రింది చూపిన బాధ్యతలను నిర్వహించవలసి ఉంటుంది.**

1. ప్రతిరోజు ప్లానోగ్రామ్ ప్రకారం, ఉత్పత్తుల ప్రదర్శన, ధరల ట్యాగ్, రైల్ కార్డ్స్, సైనేజ్ ఏర్పాటు చేయాలి.
2. సి.వి.ఎమ్. ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలి.
3. సి.వి.ఎమ్.ను ప్రతిరోజు గం.10.00 పాటు తెరచి ఉంచాలి. పనిగంటల సమయంలో మూసిఉంచరాదు. ఏదయినా అత్యవసర పరిస్థితిలో సి.వి.ఎమ్ తెరచి ఉంచలేని పరిస్థితిలో జాయింట్ కలెక్టర్, డి.యస్.ఓ (డిస్ట్రిక్ సివిల్ సప్లై ఆఫీస్) వారికి సహేతుకమైన కారణాలతో వ్రాతపూర్వకముగా తెలియపరచవలెను.
4. సప్లయర్ ఉత్పత్తుల లిస్టులు ప్రకారం (యస్.కె.యులు) నిర్ధారిత కాల వ్యవధిలో ఉత్పత్తులను ఆర్డర్ చేయవలసి ఉంటుంది.
5. సప్లయర్ పంపిన ఉత్పత్తులను కాలయాపన చేయకుండా తీసుకోవలెను. ఎన్ని బాక్సులు స్టాక్స్ వచ్చినవి మరియు తీసుకున్న తారీఖు సరిచూసుకొని ట్రిప్ షీటుపై సి.వి.ఎమ్ డీలర్ సంతకం చేయవలెను.
6. ఎఫ్.పి.ఎస్. డీలర్ ట్రిప్ షీట్ యొక్క డూప్లికేట్ కాపీ మరియు ఒరిజినల్ ఇన్వాయిస్ కాపీలను తమ వద్ద భద్రపరచుకొనవలెను.
7. డీలర్ తప్పనిసరిగా సప్లయిర్ పంపిన ప్రతినిధి సమక్షంలోనే కేసులను (బాక్స్) తెరిచి క్రింది అంశాలను పరిశీలించుకొనవలెను.
   - ఎ. ఇన్వాయిస్ చేసిన స్టాక్ పరిమాణం మరియు అందుకొన్న స్టాక్ పరిమాణం బేరీజు వేసుకొనుట.
   - బి. షెల్ఫ్ లైఫ్ నియమ నిబంధనలు – తయారీ తేది ప్రకారం.
     - బి(ఎ) మూడు నెలలు మరియు అంతకంటే తక్కువ వ్యవధి – 75శాతం షెల్ఫ్ లైఫ్ ఉండాలి.
     - బి(బి) మూడు నెలలు కంటే ఎక్కువ వ్యవధి – 60 శాతం షెల్ఫ్ లైఫ్ ఉండాలి.
   - సి. స్టాక్స్ డ్యామేజి.
   - డి. ఇన్ వాయిస్ పైన ధర, కొనుగోలు చేసిన పర్చేజ్ ఆర్డర్ స్టాక్స్ పై ధర ఒకేవిధంగా ఉండవలెను.
8. పైన తెలిపిన అంశాలలో ఏవైనా తేడాలు గమనించిన యెడల సప్లయిర్ పంపిన ప్రతినిధి నుండి తప్పనిసరిగా రశీదు తీసుకొనవలెను.
9. సప్లయర్ నుండి ఏవైనా తేడాలు గమనించిన యెడల డీలర్ క్రెడిట్ నోట్సును అనుసరించవలెను.
10. స్టాకు మరియు ఇన్వాయిస్ అందుకొన్న 15 రోజుల లోగా డీలర్ ఇన్వాయిస్ నందు ఉన్నటువంటి కొనుగోలు ధర ప్రకారం చెల్లించవలసిన చెల్లింపులు తప్పనిసరిగా జరుపవలెను.
11. తయారీదారులు ఉత్పత్తి కవరుపై చూపించిన సూచనలను అనుసరించి సరుకులను సక్రమంగా నిల్వ చేయవలెను.
12. ఎఫ్.పి.ఎస్. డీలర్ తప్పనిసరిగా పి.ఓ.ఎస్. మెషిన్ వినియోగిస్తూ ప్రతి లావాదేవీకి సంబంధించిన బిల్లును అందించవలెను.

# మార్గదర్శకాలు

1. చౌక ధరల దుకాణదారులు (ఎఫ్.పి.యస్.) స్వచ్ఛందంగా చంద్రన్న విలేజ్ మాల్స్ (సి.వి.యమ్.) ఏర్పాటుకు సముఖత వ్యక్తపరచవలసి ఉంటుంది.
   ఎ) లెటర్ ఆఫ్ కన్సెంట్ (యల్.ఓ.సి).
   బి) షాపు యొక్క ప్రాంగణం ఫోటో.
   సి) దఖలు పరచవలసిన పత్రాలు – ఇ.కె.వై.సి పత్రాలు (చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కాపీ, పాన్ కార్డ్, క్యాన్సిల్డ్ చెక్, జి.యస్.టి. డిక్లరేషన్, ఆధార్ కార్డ్).
2. ఆసక్తి కలిగిన చౌక ధరల దుకాణదారులు సి.వి.యస్. ఏర్పాటుకు పైన తెలిపిన ధృవపత్రాలు డి.యస్.ఓ. వారి ఆఫీస్ నందు ఇవ్వవలసి ఉంటుంది.
3. డి.యస్.ఓ. ఆఫీస్ వారు పత్రాలను పరిశీలిమ్చి, అప్రూవ్ చేసి వాటిని కె.పి.యమ్.జి. జిల్లా కో-ఆర్డినేటర్స్ కు సమర్పించవలెను.
4.జిల్లా కె.పి.యమ్.జి. కో-ఆర్డినేటర్స్ పి.వి.యమ్. ప్రతిపాదనల యొక్క సాధ్యాసాధ్యాలను పరిశీలించెదరు.
5. సంతృప్తికరమైన ప్రతిపాదనలను కె.పి.యస్.జి. కో-ఆర్డినేటర్స్ సప్లయర్స్ కి పంపించెదరు.
6. సప్లయిర్స్ సాధ్యాసాధ్యాలను పరిశీలిమ్చి ప్రతిపాదనలకు అవసరమైన మార్పులు సూచించెదరు.
7. సప్లయర్ సూచించిన మార్పులను సంబంధిత డీలర్ తదనుగుణంగా మార్పులు చేసి మరలా దుకాణం యొక్క ఫోటోలను కె.పి.యమ్.జి జిల్లా కో-ఆర్డినేటర్స్ కి పంపవలెను.
8. మూడు పార్టీల వారు ఒప్పందం కుదుర్చుకొనుటలో సప్లయర్ తగినవిధంగా చొరవ చూపి తగిన చర్యలు తీసుకొనవలెను.
9. ఫైల్స్, పి.ఓ.యస్. మెషిన్ లు బ్రాండింగ్, స్టాకు మొదలగున్నవి త్రై పాక్షిక ఒప్పందం అయిన 15 పనిదినములలోగా అందించవలసి వుంటుంది.
10. సప్లయర్ స్టాక అందించిన 3 రోజులలోగా డీలర్ (యఫ్.పి.యస్.) చంద్రన్న విలేజ్ మాల్ (సి.వి.యమ్) ప్రారంభించవలసి ఉంటుంది.